క్లుప్తంగా

విద్యార్థులకు కళ్ల జోళ్ల పంపిణీ



విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు

ఏలేశ్వరం: పట్టణంలోని విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. స్థానిక సాయి శంకర్ నేత్రాలయంలో కంటి వైద్యుడు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అనసూరి నాగేశ్వరరావు విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేశారు. విద్యార్థులకు గత సోమవారం పరీక్షలు నిర్వహించగా కళ్లజోళ్లు అవసరమైన 12 మందికి వీటిని పంపిణీ చేశారు. విద్యార్థి దశలో కంటిచూపుపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కంటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ఏడీపీ ప్రసాద్, పూర శ్రీను, పూర వెంకటేశ్వర్లు, ఉడతల రమణారావు, కప్పల నాగభూషణం, పూర రాజబాబు పాల్గొన్నారు.

తపోవనంలో 15 నుంచి దసరా ఉత్సవాలు



సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి

తుని రూరల్: మండలంలోని కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో ఈ నెల 15 నుంచి 24 వరకూ దేవీశరన్నవరాత్ర మహోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి బుధవారం తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. నవరాత్రుల్లో ప్రతీరోజూ శ్రీచక్రార్చన, వేదపారాయణ, చండీ సప్తశతీ పారాయణ, దేవీ భాగవత పారాయణ, శ్రీలక్ష్మీ నారాయణ హృదయ పారాయణ, రాజరాజేశ్వరీ అమ్మవారికి త్రికాల పూజ, గోపూజ నిర్వహిస్తామన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వివేకానంద కేంద్రం కన్వీనర్ సదాశివరావు

ప్రత్తిపాడు: స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని వివేకానంద కేంద్రం (కన్యాకుమారి) ఆంధ్రా, తెలంగాణ కన్వీనర్ సీవీ సదాశివరావు సూచించారు. 1893 సెప్టెంబర్ 11న అమెరికాలోని చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద ప్రసంగించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గత నెల 8న ప్రత్తిపాడు ప్రభుత్వ ఎస్సీ బాలుర, బీసీ బాలికల వసతి గృహాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బుధవారం రాత్రి సదాశివరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నరేంద్రగిరి అభివృద్ధి సమితి ప్రత్తిపాడు ప్రాంత కోశాధికారి రేపాక ప్రసాద్, వసతిగృహాల సంక్షేమాధికారులు ఎంవీ సత్యనారాయణ, ఎం.శైలజారాణి పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన



గాదెలపాలెంలో వరిసాగును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గోకవరం: మండలంలోని గాదెలపాలెం, గోపాలపురం గ్రామాల్లో ఎంటీయూ 1318 రకం వరి సాగు చేసిన పొలాలను బుధవారం మారుటేరు ప్రిన్సిపల్ శాస్త్రవేత్త రమణ, పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు మునిరత్నం, నందకిశోర్‌సుధీర్ పరిశీలించారు. కోరుకొండ ఏడీఏ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో వరి సాగును పరిశీలించారు. సాగులో కేళీల శాతాన్ని లెక్కించారు. రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఓ రాజరాజేశ్వరి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ చెరువుల్లోకి చేప పిల్లల విడుదల



కొత్తపల్లి చెరువులోకి చేప పిల్లలను వదులుతున్న మత్స్యశాఖ అధికారులు

గోకవరం: మండలంలోని పలు మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో బుధవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడిచి పెట్టారు. మండలంలోని కొత్తపల్లి, గుమ్మళ్లదొడ్డి తదితర గ్రామాల్లోని చెరువుల్లో కోరుకొండ మత్స్య శాఖ సహాయ తనిఖీ అధికారి కె.హరీష్ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ సహాయ తనిఖీ అధికారి హరీష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలోని 17 మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో 94,700 చేపపిల్లలను విడుదల చేసినట్టు తెలిపారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం

- ఎమ్మెల్యేలు పర్వత పూర్ణచంద్రప్రసాద్, జ్యోతుల చంటిబాబు
- గ్రామాల్లో 'ఆరోగ్య సురక్ష' శిబిరాలు



శంఖవరంలో రోగులకు సురక్ష కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్



నీలాద్రిరావుపేటలో మందుల కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

శంఖవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. స్థానిక సచివాలయం-2లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్లు సుమారు 600 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గ్రామాల్లో 45 రోజుల పాటు వైద్య శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ఎవరికి ఏ ఆరోగ్య సమస్య ఉన్నా తగిన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. ప్రజలు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రోగులకు మందులు, అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేశారు. క్యాక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, తహసీల్దార్ కె.సుబ్రహ్మణ్యం, వెద్యుడు ఎస్.రాజీవ్, సౌమ్యశ్రీ, వైఎస్సార్ సీపీ నాయకుడు బైరా శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

ప్రత్తిపాడు రూరల్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని పోతులూరులో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందుల కిట్లు, గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. వైద్యులు కె.మురళీ మోహన్‌రెడ్డి, శివకృష్ణ, సాహితి, మనోహర్ ప్రసాద్, సౌజన్య, వన్నెల తదితరులు 501 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, పార్టీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేర్ కృష్ణ, గ్రామ సర్పంచ్ బొండు రాంబాబు, సచివాలయం కన్వీనర్లు నాగులాపల్లి రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ నాగులాపల్లి బాబ్జి, ఉపసర్పంచ్ బర్ల చక్రం, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: మండలంలోని కొత్త యర్రవరంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు శ్రీలక్ష్మి, పాపారావు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది రోగులకు పలు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు.

తుని రూరల్: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అన్నారు. మండలంలోని ఎస్.అన్నవరం శివారు జగన్నాథగిరిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. తేటగుంట పీహెచ్‌సీ డాక్టర్లు రోగులకు వైద్య సేవలు అందించారు. వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ సకురు నాగేంద్ర నెహ్రూతో కలసి ఎంపీపీ రాము రోగులకు సురక్ష కిట్లను అందజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, పార్టీ మండల మాజీ కన్వీనర్ పోతల రమణ, నాయకులు చిటికెల వరహాలబాబు, గారా శ్రీనివాసరావు, కీర్తి రాఘవ, కుసనం దొరబాబు, వంగలపూడి కృష్ణారావు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

కిర్లంపూడి: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని సోమవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ జ్యోతుల సీతారామలక్ష్మి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌తో పాటు రోగులకు వైద్యం అందిస్తున్న కౌంటర్లను సందర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యులు అభిషేక్, హేమాంజలి, జ్యోతి మణిమాల 597 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. మరో 16 మందిని మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో జ్యోతుల రామస్వామి, ఉపసర్పంచ్ సూతి శ్రీను, జెడ్పీటీసీ తోట గాంధీ, జ్యోతుల పద్మనాభం, జ్యోతుల సూరిబాబు పెంటకోట నాగబాబు, పి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అందరికీ వైద్యం

గండేపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందుతోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పేర్కొన్నారు. మండలంలోని నీలాద్రిరావుపేటలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందుల కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండలాధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గ్రామ సర్పంచ్ ములంపాక సురేష్, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు, ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కేతిన బాబి పాల్గొన్నారు.

జగ్గంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కాట్రావులపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యూరి నాని, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత జ్యోతుల రామస్వామి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, గ్రామ సర్పంచ్ పిట్టా సుగుణరావు, పార్టీ నాయకులు సూరిమిల్లి రాంబాబు, కరుటూరి వీర్రాజు, రామన్న దొర తదితరులు పాల్గొన్నారు.



పోతులూరులో రోగులకు మందుల కిట్లను పంపిణీ అందజేస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్



జగన్నాథగిరిలో రోగులకు సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

కోటనందూరు: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మండలంలోని పాతకొట్టాంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం సర్పంచ్ పసగడుగుల వరహాలుతో కలిసి ఆయన ప్రారంభించారు. రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, లోవ దేవస్థానం మాజీ చైర్మన్ బొంగు ఉమారావు, ఏపీబీ రాష్ట్ర డైరెక్టర్ లంక ప్రసాద్, మండలాధ్యక్షుడు సుర్ల రాజు, కో ఆప్షన్ సభ్యుడు జిగటాల కోటసత్తిబాబు, ఉప సర్పంచ్ బొంగు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రౌతులపూడి: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసార్ అన్నారు. మండలంలోని ఎస్.అగ్రహారంలో ఎంపీడీఓ ఎం.గోవిందు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్యులు 338 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ఎనిమిది మందిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కంటి వెలుగులో భాగంగా 91 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 80 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. జెడ్పీటీసీ గొల్లు చినదివాణం, ఏఎంసీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ, డీసీసీబీ డైరెక్టర్ పులి మధు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మెన్ వాసిరెడ్డి భాస్కరబాబు పాల్గొన్నారు.

తొండంగి: ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు అన్నారు. మండలంలోని పైడికొండలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, పార్టీ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, మండల కన్వీనర్ బద్ది నూకరాజు, పార్టీ నాయకులు కొయ్యా మురళి, దడాల విజయ్‌కుమార్, సర్పంచ్ నరిశే దుర్గ, నరిశే స్వామి, నరిశే తాతయ్యలు పాల్గొన్నారు.



పైడికొండలో రోగులకు ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- రంపయర్రంపాలెం, కాట్రావులపల్లి గ్రామాల్లో గడప గడపకూ..



రంపయర్రంపాలెంలో మహిళలకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరం/జగ్గంపేట: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గోకవరం మండలం రంపయర్రంపాలెం, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉంటే సచివాలయాల్లో సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తోందన్నారు. అనంతరం రంపయర్రంపాలెంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత కాట్రావులపల్లి వాటర్ ట్యాంక్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేత జ్యోతుల రామస్వామి, మండల కన్వీనర్ పాటి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సొసైటీ అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, ఎంపీటీసీలు పాటి నాగమణి, గండికోట వీరవెంకటరమణ, ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, దాసరి సతీష్‌బాబు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్



ఎస్.అగ్రహారంలో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్

ప్రత్తిపాడు రూరల్: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని పోతులూరులో రూ.7.50 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నాడు–నేడులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి పూర్తి స్థాయిలో వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, గ్రామ సర్పంచ్ బొండు రాంబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, ఏఎంసీ డైరెక్టర్ నాగులాపల్లి బాబ్జి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

రౌతులపూడి: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని ఎస్.అగ్రహారంలో డీఎంఎఫ్, ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, ఏఎంసీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ, డీసీసీబీ డైరెక్టర్ పులి మధు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మెన్ వాసిరెడ్డి భాస్కరబాబు, సర్పంచ్ సర్నం శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన



ప్రత్తిపాడు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి కాటం భాను



వాకదారిపేట కేజీబీవీలో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

ప్రత్తిపాడు: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాడు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కాటం భాను అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి స్థానిక ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని నిరక్షరాస్యులైన తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. వసతి గృహంలో అందుతున్న వసతులపై విద్యార్థినులను ఆరా తీశారు. అనంతరం హాస్టల్‌లో విద్యార్థినుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి, వసతిగృహ నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ బాధ్యురాలు శ్రీలక్ష్మి, వసతిగృహ సంక్షేమాధికారి ఎం.శైలజారాణి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం

తొండంగి: మండలంలోని వాకదారిపేట కేజీబీవీలో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఘంటశాల రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణవేణి బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, పెరుమాళ్లపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు.

గ్రామాల్లో అన్నసమారాధనలు

రౌతులపూడి: మండలంలోని గంగవరంలో సిద్ధివినాయక ఆలయం వద్ద బుధవారం అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే వినాయక చవితి ముగింపును పురస్కరించుకుని రౌతులపూడి రామాలయం వీధిలో అన్నదానం నిర్వహించారు. స్థానిక, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

న్యాయవాదుల పోరాటానికి మద్దతు



గుల్లా ఏడుకొండలు

గోకవరం: కోర్టులో దాఖలు చేసే ప్రతి మధ్యంతర పిటీషన్‌పై రూ.20 విలువ గల వెల్ఫేర్ స్టాంపు అంటించాలనే నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు మద్దతు తెలిపారు. బుధవారం గోకవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ న్యాయవాదుల అభిప్రాయాలను సేకరించిన తరువాత ఏకాభిప్రాయంతోనే ప్రభుత్వం చట్ట సవరణ చేసిందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం పాత్ర ఏమీ లేదన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

16న మండల సమావేశం

తొండంగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 16న మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ పసపులేటి సతీష్ బుధవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ దడాల సువర్ణలత అధ్యక్షతన జరిగే సమావేశంలో మండలాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చిస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

349 మంది బాలికలకు సైకిళ్ల పంపిణీ



తొండంగిలో విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న నాయకులు, దివీస్ ప్రతినిధులు

తొండంగి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 349 మంది బాలికలకు దివీస్ ల్యాబోరేటరీస్ ఆధ్వర్యంలో బుధవారం సైకిళ్లు పింపిణీ చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, దివీస్ ప్రతినిధులతో కలిసి విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా దివీస్ జనరల్ మేనేజర్ వి.నాగశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు దివీస్ ల్యాబోరేటరీస్ కృషి చేస్తోందన్నారు. పలు గ్రామాల్లో రక్షిత మంచి నీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. పాఠశాలల విద్యార్థినులకు రూ.23.5 లక్షలు విలువైన సైకిళ్లను అందజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు కొయ్యా మురళి, దడాల విజయ్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ బద్ది నూకరాజు, సర్పంచులు సోమాల ప్రసాద్, దారా అప్పన్న, ఎంపీటీసీలు శివకోటి ప్రకాష్, అడపా సూర్యచక్రం తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలను బడిలో చేర్పించాలి



కోటనందూరు ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న సీఎంఓ నాగేశ్వరరావు

కోటనందూరు: బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని సమగ్రశిక్ష కమ్యూనిటీ మొబైలింగ్ ఆఫీసర్(సీఎంఓ) చామంతి నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఎంఆర్‌సీని బుధవారం ఆయన సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి పలు అంశాలపై ఎంఈఓలు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎంఓ మాట్లాడుతూ బడిఈడు పిల్లలంతా బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐఎఫ్‌ఈ ప్యానల్స్, స్మార్ట్ టీవీలు వాడేలా చూడాలని సూచించారు. జగనన్న విద్యాకానుక కిట్లలో ఉన్న వస్తువులన్నీ విద్యార్థులు వాడేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను సరి(కరెక్షన్)చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఏవీఎస్ శ్రీనివాస్, మామిడి శేఖర్, సీఆర్పీ యర్ర శేఖర్, సిబ్బంది మణేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాలతో మెరుగైన సేవలు



కాట్రావులపల్లిలో సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

జగ్గంపేట: సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కాట్రావులపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు ఉన్న ఊరిలోనే మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత జ్యోతుల రామస్వామి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, కాట్రావులపల్లి గ్రామ సర్పంచ్ పిట్టా సుగణరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

కిర్లంపూడి: పదహారో నంబర్ జాతీయ రహదారిపై మండలంలోని కృష్ణవరం వద్ద మంగళవారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని బుధవారం కోర్టుకు అప్పగించడంతో ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధించారు. మరోసారి మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్స్‌లను రద్దు చేస్తామని ప్రత్తిపాడు కోర్టు మేజిస్ట్రేట్ కాటం భాను హెచ్చరించినట్లు కిర్లంపూడి ఎస్సై పి.ఉమామహేశ్వరరావు తెలిపారు.